బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ తిలకించేందుకు ఏర్పాట్లు

మధిర, జనవరి 21: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు వీక్షించేందుకు రామ జన్మభూమి తీర్థట్రస్టు సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు దీపారాధన, 9:50 హరేరామ నామజపంతో ప్రదక్షిణ, 10గంటలకు హనుమాన్‌చాలీసా పారాయణం, 11 గంటలకు శ్రీరామరక్ష సూత్రపారాయణం, 12 గంటలకు తారకమంత్ర జపం, తీర్థప్రసాదాల వితరణ ఉంటుందని తెలిపారు. స్వామివారి ప్రతిష్ఠ సందర్భంగా ఆలయంలో ఎల్ఈడీ స్క్రీన్‌పై వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

కరాటే పోటీల్లో విద్యార్థులు

మధిర, జనవరి 21: రాష్ట్రస్థాయి కరాటే పోటీలను ఆదివారం మధిర ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలను శ్రీనిధి పాఠశాల కరస్పాండెంట్ అంజన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం ఇలాంటి విద్యను అన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టాలన్నారు. ఖమ్మానికి చెందిన వీరన్న అకాడమీ వారు ఈ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కరాటే పోటీల్లో ప్రతి విద్యార్థి తన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందు, కరాటే మాస్టర్ వీ.చంద్రశేఖర్, రిఫరీ గఫూర్ పాల్గొన్నారు.

పాలేరులో ముగిసిన మత్స్య శిక్షణ

శిక్షణలో వలలు పరిశీలిస్తున్న విద్యార్థులు

కూసుమంచి, జనవరి 21: మత్స్య కళాశాలలో మూడు సంవత్సరాల చదువు ఒక భాగం అయితే పాలేరు పరిశోధనా కేంద్రంలో 84 రోజుల శిక్షణ తమకు ఎంతో విజ్ఞానాన్ని అందించిందని వనపర్తి జిల్లా పెబ్బేరు మత్స్య కళాశాల విద్యార్థులు అన్నారు. పాలేరులో మత్స్య కళాశాలకు చెందిన మూడో సంవత్సరం విద్యార్థులు శిక్షణ ముగింపు సమావేశం ఆదివారం జరిగింది. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్ విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో చెపలు ఉత్పత్తి నుంచి ఎదుగుదల, ఫీడింగ్, మార్కెటింగ్, వాటికి వచ్చే వ్యాధులు, నీటి పరిరక్షణ, చేపల పెంపకంలో యాజమన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ బీ. రవీందర్, నాగరాజు, భార్గవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు వెంటనే చేపట్టాలి

మధిర, జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలను వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభ స్థానిక టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు షేక్ రంజాన్, నాగుల్‌మీరా, రాష్ట్ర బాధ్యులు స్వర్ణలత, రఫీ, దండేల రాణి, వినోదరావు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీపీఎం నాయకుడు మృతి

తిరుమలాయపాలెం, జనవరి 24: మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు రామనబోయిన రామస్వామి(60) ఆదివారం గుండెపోటుతో మృతిచెందాడు. రామస్వామి కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. రోజువారీలాగే ఆదివారం వ్యాపారానికి వెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత అకస్మికంగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు అతడిని ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతిచెందాడు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు దొండేటి నాగేశ్వరావు, కమ్మకొమటి నాగేశ్వరావు, పప్పుల ఉపేందర్, చామకూరి రాజు, కిరణ్, సునీల్, దొండేటి నిర్మల్‌రావు, రామనబోయిన రవి, చల్ల వెంకటేశ్వర్లు, టెంకటి వెంకటేశ్వర్లు, చామకూరి వెంకన్న తదితరులు నివాళి అర్పించారు.

ఫిబ్రవరిలో రాజశ్యామల దశమహా విద్య మహాయాగం

సత్తుపల్లి టౌన్, జనవరి 21: రాష్ట్రంలోనే ప్రపథమంగా సత్తుపల్లి పట్టణంలో మహోత్తర యాగ కార్యక్రమంలో భాగంగా రాజశ్యామల దశమహావిద్య మహాయాగాన్ని ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 41రోజుల పాటు నిర్వహించనున్నట్లు యాగ నిర్వాహకులు పేరాల సుబ్రహ్మణ్యశాస్త్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా లక్ష్మీ ప్రత్యంగిర అమ్మవారి విగ్రహాన్ని మహాబలిపురం నుంచి సోమవారం సత్తుపల్లికి తీసుకువచ్చి చరప్రతిష్ఠ చేస్తారన్నారు. గ్రామపొలిమేరలోని మెట్టాంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి పెద్ద వంతెన లక్ష్మీగణపతి ఆలయం వద్దకు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ యాగ కార్యక్రమాలకు కంచి కామకోఠి పీఠాధీశ్వరుడు శంకరవిజయేంద్రసరస్వతి స్వామి హాజరవుతారని వారు పేర్కొన్నారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

సత్తుపల్లి : పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీవో అశోకచక్రవర్తి

ముదిగొండ: సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీవో గణేశ్

సత్తుపల్లి, జనవరి 21: 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని ఆర్డీవో అశోకచక్రవర్తి సూచించారు. ఆదివారం ఆర్డీవో, తహసీల్దార్ యోగేశ్వరరావు వేర్వేరుగా పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి వారు మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని, అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ నరేష్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటు నమోదుకు నేడు ఆఖరు

కల్లూరు, జనవరి 21: ఓటు నమోదుకు సోమవారం చివరి తేదీ అని ఆర్డీవో అశోకచక్రవర్తి తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులందరూ తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సూచించారు.

ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు చేపట్టిన ప్రత్యేక ఓటు నమోదు ప్రక్రియను ఆదివారం తహసీల్దార్ సాంబశివుడు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సోమవారం వరకు ఓటు నమోదుకు గడువు ఉందని, అదేవిధంగా పట్టభద్రుల ఓటర్లు కూడా ఓటునమోదు చేసుకోవాలన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

వేంసూరు, జనవరి 21: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎమ్మెల్సీ పట్టభద్రులు ఓటుహక్కును నమోదు చేసుకోవాలని కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి తెలిపారు. ఆదివారం మండలంలోని దుద్దేపూడి, వేంసూరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి ఓటు నమోదు ఏ విధంగా తీసుకుంటున్నారు అవగాహన కల్పించడంపై బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ రాజు, ఎంపీవో రంజిత్‌కుమార్, ఆర్ఐలు పాల్గొన్నారు.

ముదిగొండ, జనవరి 21 : పద్దెనిమిదేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం ఆర్డీవో గణేశ్ అన్నారు. ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓట నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 18 ఏళ్లు నిండని వారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కొత్త ఓటుతో పాటు మార్పులు, చేర్పులు, షిఫ్టింగ్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో డీటీ రెహ్మాన్, ఆర్ఐలు ఉషారాణి, వహీద తదితరులు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

బ్రీత్ ఎనలైజర్ చేస్తున్న ఎస్సై కుశకుమార్

కల్లూరు, జనవరి 21: నంబర్లు ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపినా, ఒక నెంబరుకు బదులు మరో నెంబరు వేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు రూరల్ సీఐ హనోక్, ఎస్సై రఘు హెచ్చరించారు. ఆదివారం కల్లూరులో వారు విలేకరులతో మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులు కనిపించినా, అనుమానం వచ్చినా వెంటనే స్టేషన్‌కు లేదా 100కు డయల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల మోసపోతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వారు సూచించారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లి, జనవరి 21: పట్టణంలో ద్విచక్ర వాహనదారులు నెంబర్‌ప్లేట్లు లేకుండా, వాహనపత్రాలు లేకుండా, మద్యం సేవించి వాహనం నడిపినా, రాంగ్ పార్కింగ్ చేసినా, రాంగ్ రూట్‌లో వచ్చినా చర్యలు తీసుకుంటామని ఎస్సై కుషకుమార్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహించి పత్రాలు సరిగా లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారికి బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు చేసి జరిమానాలు వేశారు. పోలీసు సిబ్బంది ఎంవీ సత్యనారాయణ, నరేశ్, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

గొలుసు దొంగ అరెస్టు

రూ.2.70లక్షల విలువైన బంగారం, ద్విచక్రవాహనం స్వాధీనం

సత్తుపల్లి రూరల్, జనవరి 21: పట్టణంలో వరుస గొలుసు దొంగతనాలు చేస్తున్న నిందితుడిని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సీఐ మోహన్‌బాబు తెలిపారు. పోలీసు స్టేషన్‌లో సీఐ విలేకరులతో మాట్లాడారు. వేంసూరు మండలం లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన ఇమ్మడి రాము సత్తుపల్లి వేంసూరు రోడ్‌లో నివాసముంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. విలాసాలకు అలవాటు పడిన రాము 2023 ఫిబ్రవరిలో కాకర్లపల్లిలో కిరాణాషాపు నిర్వహించే గార్లపాటి పుష్పావతి తన ఇంటి ముందు షాపు ఊడుస్తుండగా నిందితుడు ఆమె వద్దకు వెళ్లి పేస్ట్ ఇవ్వాలని అడగడంతో షాపులోకి వెళ్తుండగా వెనుక నుంచి ఆమె మెడలో బంగారు గొలుసు లాక్కుని మోటారుసైకిల్‌పై పరారయ్యాడు. జూలై మొదటి వారంలో పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలు జంగాల కనకరత్నంను గమనించి మధ్యాహ్నం ఆమె ఇంటికి టు లెట్ బోర్డు పెట్టారు...ఇల్లు చూపించాలని అడగ్గా ఇల్లు చూపించేందుకు లోనికి వెళ్లగా వెనుకే వెళ్లిన నిందితుడు వృద్ధురాలి మెడలోని బంగారుగొలుసును లాక్కుని పరారయ్యాడు. అక్టోబర్ నెల మొదటివారంలో రమాకాంత్ ఆసుపత్రి రోడ్‌లో ఓ ఇంటి వద్ద కరెంటు మోటారు వద్ద మంటలు వస్తుండగా బొమ్మిరెడ్డి విజయలక్ష్మి కేకలు వేయగా నిందితుడు అక్కడకు వెళ్లి మంటలు ఆర్పివేసినట్లు నటించి ఆమె మెడలోని బంగారు గొలుసు కూడా లాక్కొని పరారైనట్లు వివరించారు. అదేవిధంగా శనివారం సాయంత్రం సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. అతని వద్ద రూ.లక్ష విలువైన 20 గ్రాముల బంగారపు ముద్ద, రూ.1.70 లక్షల 34 గ్రాముల బంగారపు ముద్ద, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్సై కుష్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ చెన్నారావు, కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డు కోటేశ్వరరావులు సహకరించారని వారిని ప్రత్యేకంగా సీఐ అభినందించారు.

'మత రాజకీయాలపై త్వరలోనే సభ'

అభివాదం చేస్తున్న జేఏసీ నాయకులు

ఖమ్మం సిటీ, జనవరి 21: మత రాజకీయాలకు వ్యతిరేకంగా ఖమ్మంలో త్వరలోనే సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ క్రైస్తవ, ముస్లిం ఐకాస నాయకులు చెప్పారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం వారు సమావేశమయ్యారు. కొన్ని పార్టీలు ఓట్ల కోసం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయని ఆరోపించారు. దీనిపై ప్రజలను చైతన్యపరిచేందుకు త్వరలోనే ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. అజయ్ మద్దిశెట్టి, షేక్ జాన్‌పాషా, సయ్యద్ అసద్, డాక్టర్ షేక్ ఖిజార్, షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ ఖాజా హుస్సేన్, హఫీజ్, జాహిద్, అబ్దుల్ మతీన్, గుమ్మడి కనకరాజు, షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజుతో కేఏ పాల్ భేటీ

ఎంపీ వద్దిరాజుతో భేటీ అయిన కేఏ పాల్

రఘునాథపాలెం, జనవరి 21: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రతో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆదివారం మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన కేఏ పాల్ ఆయనతో పాటు గంటపాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో కాపుల స్థితిగతులు, రాజకీయ చైతన్యం, కాపుల ఓటు బ్యాంకు, ఐక్యత రాబోయే ఏపీ ఎన్నికల్లో కాపులు తీసుకోవాల్సిన నిర్ణయాధికారం తదితర అంశాలపై ఇరువురి మధ్య చర్చ సాగింది.

కోర్టు భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

మధిర కోర్టును పరిశీలిస్తున్న జిల్లా గౌరవ న్యాయమూర్తి జగజ్జీవన్‌కుమార్

మధిర, జనవరి 21: మధిర కోర్టు భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఖమ్మం జిల్లా గౌరవ న్యాయమూర్తి బీహెచ్ జగజ్జీవన్‌కుమార్ ఆదేశించారు. ఆదివారం మధిర పాత కోర్టు భవనంతోపాటు, సమీకృత రైతు బజార్, మార్కెట్‌యార్డు భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత కోర్టు భవనంలో ఉన్న రికార్డు రూంను వెంటనే తరలించి కొత్త భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత త్వరలో సబ్‌కోర్టును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు న్యాయవాదులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మధిర న్యాయమూర్తి టీ.కార్తీక్‌రెడ్డి, మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, మార్కెట్ అధికారులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

దాతృత్వం అభినందనీయం : కొండబాల

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కొండబాల కోటేశ్వరరావు

వైరారూరల్, జనవరి 21: హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఖమ్మానికి చెందిన విశ్రాంత హెచ్ఎం కొంగర పురుషోత్తం, బిక్కసాని వెంకటరత్నమ్మ తల్లిదండ్రులు బిక్కసాని నర్సయ్య, మంగమ్మ జ్ఞాపకార్థం మండంలోని రెబ్బవరం గ్రామంలో రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పాఠశాల పూర్వ విద్యార్థి కొండబాల కోటేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మరికొందరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. సర్పంచ్ సాదం రామారావు, బిక్కసాని సీతయ్య, బిక్కసాని దామోదర్ రావు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరు మధు, హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఎంఈవో కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, జనవరి 21: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన యూటీఎఫ్ మండల మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ఇటీవల మృతిచెందిన రామగిరి హనుమంతరావు కుటుంబానికి పరామర్శించి యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధికి సంబంధించి రూ.6 లక్షలు చెక్కును అందజేశారు. చావ దుర్గాభవానీ, జీ నాగమణి, జీవీ నాగమల్లేశ్వరరావు, బండి నర్సింహారావు, వీవీ రామారావు, జీ వీరస్వామి, ప్రసాద్, రంగబాబు, నాగేశ్వరరావు, హనుమంతు, రవికుమార్, విజయలక్ష్మి, కృష్ణారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సత్తుపల్లి, జనవరి 21: ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులను సింగరేణి ఐఎన్‌టీయూసీ నాయకులు ఆదివారం సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఉద్యోగులు నివసించే కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, సురక్షితమైన మంచినీరు, కమ్యూనిటీ హాల్, సెక్యూరిటీ చెక్‌పోస్టు లేవని తదితర సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చెన్న కేశవరావు, అజయ్, చాంద్, రామస్వామి, క్రాంతికుమార్, నగేష్, ఓంసాయి, కుమారస్వామి, చెరుకు రాజు, కోటేశ్వరరావు, శ్రీధర్, మహేశ్, రామచందర్, రవిబాబు, భూక్యా రమేశ్, కొమురయ్య, యాకూబ్, శివ, సర్వే రాము, ఆజాద్, లింగమూర్తి, బద్రులాల్, వసీం, గాలి, వెంకటేశ్వర్లు, కనకారావు, మాటేటి రమేశ్, సదయ్య, వీ శ్రీనివాస్, లింగమూర్తి, మహేశ్, సంపత్, రాము, రాజేశ్, నరేందర్, అబ్దుల్ హుస్సేన్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్; డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఆలయంలో హుండి చోరీ

వైరారూరల్, జనవరి 21: మండలంలోని విప్పమడక గ్రామంలోని సోమలింగేశ్వరస్వామి ఆలయంలోని హుండీని ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వైరా పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు.

భౌతికశాస్త్ర మెటీరియల్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 21: పదోతరగతిలో వెనుకబడిన విద్యార్థుల కోసం భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు సమద్ రూపొందించిన మెటీరియల్‌ను డీఈవో సోమశేఖరశర్మ ఆదివారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయుడిని అభినందించారు. సైన్స్ అధికారి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 21: టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను డీఈవో సోమశేఖర శర్మ ఆదివారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, విజయ్, వీరస్వామి, మంగీలాల్ పాల్గొన్నారు.

దుకాణాలపైకి దూసుకెళ్లిన లారీ

ముదిగొండ, జనవరి 21 : మండల కేంద్రం ముదిగొండ సెంటర్‌లో తృటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం వైపు నుంచి కోదాడ వైపు వెళ్తున్న లారీ ముదిగొండ ప్రధాన బస్టాండ్ సెంటర్‌కు వచ్చే సరికి అదుపు తప్పి ఒక్కసారిగా దుకాణాలపైకి దూసుకెళ్లింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ లారీని అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది.

వైద్య శిబిరం

వైరాటౌన్, జనవరి 21: స్థానిక సీపీఎం కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు చీకటి భారవి, నవ్య, జట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వారసత్వంగా వచ్చే రోగాలకు అవగాహనతో జాగ్రత్తలు తీసుకుంటే వాటిని రాకుండా చేసుకోవచ్చన్నారు. బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా మాజీ ఎంపీపీ సమత, ఉదయ్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు గడువు పొడగింపు

కల్లూరు, జనవరి 21: గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఈనెల 23వ తేదీవరకు ఆన్‌లైన్‌లో గడువు పొడగించినట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీరాముల జెండాల పంపిణీ

ఎర్రుపాలెం, జనవరి 21: మండల పరిధిలోని భీమవరం గ్రామంలో అయోధ్య శ్రీరామ మందిరం ప్రతిష్ఠ సందర్భంగా రామాలయ కమిటీ అధ్యక్షుడు కిష్టిపాటి పుల్లారెడ్డి, ట్రెజరరీ డీ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీరాముల జెండాలను ఆదివారం పంపిణీ చేశారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

విజేతలను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

ఖమ్మం సిటీ, జనవరి 21: మధిరలోని వీరన్న కరాటే అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఖమ్మం టేకులపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు గోల్డ్ మెడల్ సాధించారు. అండర్-14 విభాగంలో పి.శ్రీవల్లి, అండర్-13 విభాగంలో బి.దివ్య గోల్డ్ మెడల్; టి.పుణ్యశ్రీ, వి.వర్షిత సిల్వర్ మెడల్స్ సాధించారు. వీరితోపాటు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ రామకృష్ణను ప్రిన్సిపాల్ మైథిలి, వైస్ ప్రిన్సిపాల్ రమేషన్, పీపీఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల రమణ అభినందించారు.

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేత

కొణిజర్ల, జనవరి 21: చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకం యూఎస్ఏ సహకారంతో మండలంలోని రామాపురంలో ఉంటున్న మధ్యప్రదేశ్ వలస కూలీలకు ఆదివారం దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రధాన కేంద్రం కారాగారం జైలర్ కరణం హనుమంతరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులకు, నిరుపేదలకు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారని, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ముత్తినేని సురేశ్, కిరణ్, బత్తుల ఉపేందర్, వడ్లమూడి సత్యనారాయణ, భువన్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లలు ఏర్పాటు

పెనుబల్లి, జనవరి 21: లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర ఆధ్వర్యంలో క్లబ్ బాధ్యులు బీ చెన్నారావు ఆర్థిక సాయంతో మండలంలోని లంకాసాగర్‌లో రెండు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌సలాం, అధ్యక్షుడు పోట్రు వెంకటేశ్వరరావు, సెక్రటరీ సుంకర సత్యనారాయణ, ట్రెజరర్ పొన్నగంటి వినాయకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లెన